తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
28 నవంబర్ 2025
పేజీలు : 11





# పదవులేమో వారికి... రాజకీయ కక్షలేమో మాకా.. ?

## ● స్థానిక సంస్థల వేళ పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు...

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):** పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు... అందమైన జీవితం... ఆనందాయక జీవనం... పరస్పర సహకారం... స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ రాను రాను పల్లెసీమల పై రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికలతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు, ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి. పల్లె రాజకీయాలు, చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి వంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర నదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. మిగతా 6లో..



# సుపారీ అడ్డా నడిగడ్డ..!

## వెలుగులోకి మరో మర్డర్ కేసు

- మాజీ సర్పంచ్ ను హత్య చేయించినట్లు నిర్ధారించిన పోలీసులు
- బొలెరో వాహనంతో గుద్ది చంపి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం
- పోలీసులు తీగలాగితే వారంలోనే కదిలిన డొంక
- 10 మంది నిందితులు అరెస్ట్, 8.50 లక్షల నగదు సహా పలు వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనంసాక్షి)**



బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్ తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది. మెయిన్‌లో..

## స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (జనం సాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవి ని గురువారం నాడు రోడ్లు, భావనల అతిధి గృహం నందు జిల్లా ఎస్పీ డి. జానకి మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, భద్రతా బందోబస్తు, పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ సెంటర్ సందర్శనలో మహబూ బ్నగర్ రూరల్ ఎస్సై విజయ్ పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**మక్తల్, నవంబర్ 27 (జనంసాక్షి)** డిసెంబర్ 01 తేదీన మక్తల్ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పర్యటించనున్న సందర్భంలో, అధికారులు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా అదనపు ఎస్పీ రియాజ్, డిఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ రామ్ లాల్, అదనపు కలెక్టర్ శ్రీను (రెవెన్యూ)లు కలిసి మక్తల్ టౌన్‌లోని ముఖ్యమంత్రి సమావేశ వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, మిగతా 3లో..



## ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు సజీవ దహనం..రెండు లారీలు అగ్నికి ఆహుతి.**

**అగ్ని ప్రమాదాన్ని అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది.**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి**





**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27(జనం సాక్షి ):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం సమీపంలో బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ సజీవ దహనం కాగా.. రెండు లారీలు అగ్నికి ఆవుతాయయి. అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘటనలో భారీ విస్పొటన శబ్దం రావడంతో సమీప గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళితే..
మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం పరిధిలో 167వ జాతీయ రహదారిపై పిల్లిగుండు వద్ద ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. మహబూబ్ నగర్ నుండి చించోలి వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న పెద్ద ట్రైలర్ వాహనం, చించోలి నుంచి మిగతా 3లో..



## పరిశ్రమల భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**సదాశివపేట నవంబర్ 27(జనం సాక్షి) :** 25 ఏళ్ల కిందట పెట్టిన పరిశ్రమల భూములను ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. గురువారం సదాశివపేట పట్టణంలోని 11వ వార్డులో ఎంపీ నిధుల ద్వారా మంజూరైన 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో టిజిఐఐసి 25 ఏళ్ల కిందట పెట్టిన పరిశ్రమల భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాధత్వం చేయడానికి కుట్ర చేస్తూ, మిగతా 3లో..



## సేవా బావంతోనే పరమార్థం

**నారాయణపేట నవంబర్ 27(జనం సాక్షి):**
సేవా బావంతోనే పరమార్థ మని సమాజంలోని పేదల సంక్షేమంకొరకే లయన్స్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. గురువారం మండలంలోని శ్యాసన్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవా లయం దగ్గర లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో ప్రఖ్యత చిన్న పిల్లల వైద్య నిపుణులు సునీది గందె జనరల్ ఫిజీ షియన్ కార్తీక్ గందె పర్యవే క్షణలో ఉచిత మధుమేహ, చిన్నపిల్లలకు నిర్వహించిన ఉచిత మేగా వైద్యశిభిరంలో 400మందికి పైగా ప్రజలకు వైద్యం అందించి మందులు పంపిణి చేశారు. ఈకార్యక్ర మంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారా యణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ కోశాధికారి రాధ సదా నంద్ చారి ఆత్మరాం ఏడికే జోన్ చేర్మెన్ ఉమా కాంత్ గందె జనార్ధన్ వెంక టయ్య సురేందర్ చారి తది తరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్**

**నారాయణపేట నవంబర్ 27(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లాలో జరిగే పంచాయితీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచులను గెలుచుకుని బిజెపి సత్తా చాటాలని నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలకే ఆన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు.ఇంతవరకు ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రజల వ్యతిరేక త మూట కట్టుకున్నది అని అన్నారు.కానీ కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చేందుకు పచ్చి అబద్దాల వాగ్దానాలతో ప్రజల ను మోసం అధికారంలోకి వచ్చి ప్రజలను చేసిందనీ అన్నారు.ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని అన్నారు.డానికి పార్టీ కార్యకర్తలు సొమ్ము చేసుకుని అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకోవాలని పిలుపు నిచ్చారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జిల్లాలో 613 పంచాయతీ లలో బీసీలకు 117 మాత్రమే**

**జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేయండి**

**బీసీ సంఘం తరపున పూర్తి మద్దతు ఇస్తాం**

**బీసీ విద్యార్థి సంఘం నాయకులు సాయి భాషా**

**సంగారెడ్డి, నవంబర్ 27 (జనం సాక్షి)**



స్థానిక సంస్థల రిజర్వేషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బీసీ విద్యార్థి సంఘం నాయకులు సాయి భాష మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో సాయి భాష మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వాహాయంలో కల్పించిన రిజర్వేషన్ల కన్నా తగ్గించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 613 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు కేవలం 117 స్థానాలలో రిజర్వేషన్లు కల్పించడం దారుణమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 12735 గ్రామ పంచాయితీ లు ఉంటే అందులో కేవలం 2176 రిజర్వేషన్ లు కల్పించటం చాలా అన్యాయమన్నారు. ఏ పార్టీ మద్దతుతోనైనా జనరల్ స్థానాలలో బీసీలు పోటి చేసి తీరాలని సాయి బాష పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో జనరల్ రిజర్వేషన్ ఉన్న స్థానాలలో బీసీలు తప్పకుండా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. బీసీలు పోటీ చేసే ప్రతి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోవడానికి బీసీ సంఘం , బీసీ విద్యార్థి సంఘం కృషి చేస్తుందన్నారు.

# పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్

**– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 27(జనం సాక్షి):** పంచాయితీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పిడాక్టర్.జి.వినీట్తెలిపారు. కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుం దన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చినట్టు ఎస్పీ తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించవలెను.

**చెక్‌పోస్టులు – వాహన తనిఖీలు**

జిల్లా సరిహద్దు లో 05 బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద, ప్రధాన రహదారుల పై తనిఖీలు మరింత బలోపేతం చేయడం జరిగిందని, అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు. నగదు విలువైన వస్తువులు తీసుకెళ్ళేటపుడు సంబంధిత రసీదున్ తప్పనిసరి నివారణ చర్యలు తీసుకుంటారు. గత ఎన్నికల్లో సమస్యలకు కి కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండ్‌ఓవర్ చర్యలు.జిల్లాలో ఉన్న అన్ని లైసెన్స్ ఆయుధాలు తాత్కాలికంగా స్వాధీనం. ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా. మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు. 24x7 పెట్రోలింగ్ ఉంటుందని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల కోడ్ ... తస్మాత్ జాగ్రత్త

**- కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్**

**కృష్ణ, నవంబర్ 27 (జనం సాక్షి):**




రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ ఉల్లంగించకుండా నిబంధనలు పాటించాలని కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్ అన్నారు. గురువారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు మూడు విడుదలగా జరుగుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని అందువల్ల రూపాయలు 50 వేలకు మించకుండా తమ వెంట తీసుకో వెళ్ళొద్దన్నారు. అవసరమైన వివాదాస్పదమైన మతపరమైన వ్యక్తి గతంగా ఇబ్బందులు కలిగించే విషయాలను వాట్సాప్ గ్రూపు లలో ఫార్వర్డ్ చేసి అనవసర సమస్యలను కొని తెచ్చుకోవద్దు అని అన్నారు.పోలీస్ కేసులు పాలు కావద్దు, అనవసర విషయాలు గ్రూపులలో వివాదాస్పద విషయాలు గ్రూపులలో, ఫార్వార్డ్ అయిన వెంటనే గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు తక్షణమే వాటిని రిమూవ్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## దరఖాస్తుల స్వీకరణకు 4 క్లష్టర్లు

**- నామినేషన్ పత్రాన్ని జాగ్రత్తగా నింపాలి**

**- ఎంపీడీవో విజయలక్ష్మి**



**కృష్ణ, నవంబర్ 27 (జనం సాక్షి):** కృష్ణ మండలంలో నామినేషన్ ప్రక్రియ కోసం నాలుగు క్లస్టర్లు కృష్ణ,కున్ని, గుడెబల్లూర్, ముడుమాల్, ఏర్పాటు చేసినట్లు, కృష్ణ ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని జాగ్రత్తగా నింపాలని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండల కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ వేసి ముందు చూసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన సలహాలు సూచనలు విడుదల చేశారు. పలు సూచనలు చేశారు. వార్డ్ మెంబర్ సర్పం చ్, అభ్యర్థులు నామినేషన్లు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, సూపర్నింటెంటెడ్ రామకృష్ణారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ మధు మోహన్ రెడ్డి, జిపిఓలు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిన మనజీపేట యువకులు



**ఖిల్లా ఘనపురం, నవంబర్ 27,(జనం సాక్షి) :** ఖిల్లా ఘనపూరం మండల పరిధిలోని మనజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలు జెట్టి, యాదయ్య, బండారి,శ్రీశైలం, సొంటాం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు మాజీ ఎం.పి.టి. సి నాగయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శివకుమార్, చుక్కన్న,రాజ్ కుమార్,బుచన్న,ల ఆధ్వర్యంలో గురువారం వనపర్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలోకీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో బి. ఆర్. ఎస్. పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్లఅశోక్, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై టీఆర్పీ

**- రోడ్ల మరమ్మతలను వెంటనే చేపట్టాలి**

**-టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట (జనంసాక్షి):**



ప్రజా సమస్యల పరిష్కారానికై టీఆర్పీ పోరాడుతుందని టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్తంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లవుతున్న రోడ్ల పరిస్థితి మారలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, మారిన ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తాను పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో అన్ని వర్గాల వారు సంఘీభావం తెలిపారని అన్నారు. దుమ్ము దూళితో శ్వాస కోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసి మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురై ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయన్నారు. వెంటనే రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్సా నగేష్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**టేక్మాల్, నవంబర్ 27(జనం సాక్షి)**
గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా టేక్మాల్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్‌లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ల పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట అధికారులు తహసిల్దార్ తులసీరామ్, ఎంపీడీవో రియాజుద్దీన్, ఆర్ ఐ శ్రీకాంత్ ఉన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

ప్రజా రాకపోకల మార్గాలను సందర్శించారు. అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలు, పోలీసులు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, ప్రజలు రాకపోకల కోసం అవసరమైన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ముఖ్యంగా సమావేశ ప్రాంగణం చుట్టుపక్కల అదనపు బందో బస్తు, రూట్ మ్యాప్, పార్కింగ్ లైన్లు, హెలిప్యాడ్ వద్ద సెక్యూరిటీ వంటి అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సీఎం పర్యట నను శాంతియుతంగా, సమగ్ర భద్రతా ప్రమాణాలతో నిర్వహిం చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ట్యాంకర్‌లో స్పార్క్ వచ్చి భారీ విస్ఫోటనం జరిగింది. ఆ వెంటనే ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా మంటల్లో చిక్కుకు పోయింది. ట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో బయటకు రాలేక అక్కడికక్కడే సజీవ ధహనమయ్యాడు. మరో లారీ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది తక్షణమే చేరుకొని మంటలు మరింత వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. భారీగా ఎగిసిన మంటలను మూడు ఫైర్ ఇంజన్లతో అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాద ఘటనను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి సంఘటన స్థలంలో ఫైర్ అధికారులకు, పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## పరిశ్రమల భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

కొత్తగా సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, పటాన్చెరు నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తామని చెప్పి రైతుల దగ్గర నుంచి భూములు తీసుకోవాలనే ఆలోచన బాధాకరమని, దుర్మార్గమని అన్నారు. గతంలో 25 ఏళ్ల కింద తీసుకున్నటువంటి సుమారు పదివేల ఎకరాల భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు అమ్మే కార్యక్రమాన్ని మొదలుపెట్టి, పేద రైతులైన అద్దె ఎకరా, ఎకరం భూములు ఉన్నటువంటి వ్యక్తుల నుండి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి మళ్ళీ భూములు తీసుకునే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు సహకరించాలి: ఏసీపీ సదానందం




**హుస్నాబాద్ నవంబర్ 27 జనం సాక్షి :** డిసెంబర్ 17న మండలంలోని పలు గ్రామాల్లో జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని హుస్నాబాద్ ఏసీపీ సౌడారపు సదానందం ఆకాంక్షించారు. గురువారం ఆయన తోటపల్లి, గాంధీనగర్, మీర్జాపూర్, జిల్లెలగడ్డ, పోతారం(ఎస్), బల్లునాయక్ తండా, వంగరామయ్యపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక సందర్శన చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణం నెలకొనేలా చూడాలని సూచించారు. “ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదు. గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడ బోమని, ప్రజలు పోలీసు విభాగానికి సహకరించాలని ఏసీపీ సదానందం విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి సహా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల రాష్ట ఉపాధ్యక్షుడికి వెల్దండ మండల నాయకులు సన్మానం

**వెల్దండ నవంబర్ 27 (జనంసాక్షి) :** ఇటీవల నూతనంగా గ్రామ పాలన అధికారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న మట్ట చంద్రశేఖర్ గౌడ్ ను వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి సురేందర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రెడ్డి మట్ట చంద్రశేఖర్ గౌడ్ ను ఘనంగా శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య మల్లయ్య మట్ట భరత్ గౌడ్ కొండల్ శివ పుట్ట శివ నరసింహ శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (జనం సాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.120 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమంతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, ట్రైనీ డి.పి. ఓ నిఖిల శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు సీతాలక్ష్మి

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 27(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎ. సీతాలక్ష్మి అధికారులకు సూచించారు. గురువారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పరిశీలకురాలికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపల్లి మండలం నిడ్జింత, మద్దూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.





## వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు

సూర్యాపేట (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామ లింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీసుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం మూల విరాట్ కు మహా ద్రవ్యాభిషేకం, సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ, సాయంత్రం సర్పకార దీపాలంకరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్టి రోజున భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని, ఆపదలు తొలగిపోతాయని అన్నారు. స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల సందీప్, అనంతుల శ్రీనివాస్, సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

**అదనపు కలెక్టర్ గంగ్వార్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 27(జనం సాక్షి):** జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నివారించి బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అన్నారు. గురువారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. బాలికలు తమ స్నేహితురాలలో తల్లిదండ్రుల ఒత్తిడితో ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, అలాగే చుట్టు పక్కన పరిసరాలలో, లేదా ఎవరైనా తెలిసిన వాళ్లలో అలాంటి వివాహం జరుగుతున్నా సమాచారం ఇవ్వాలని, అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరూ భయ పడవద్దని అదనపు కలెక్టర్ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సతీ సహగమనం లాంటి సామాజిక రుగ్మతను నిర్మూలించినట్లుగానే జిల్లాలో బాల్య వివాహాలను సంపూర్ణంగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభించి నేటికి ఏడాది పూర్తయిందని, మన దేశంలో చత్తీస్ ఘడ్ రాష్ట్రం బలోద్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా ప్రకటించబడిందని, మన నారాయణపేట ను కూడా బాల్య వివాహ రహిత జిల్లాగా నిర్మించుకుందాం అన్నారు. చివరగా ఏ సిడిపిఓ వెంకటమ్మ అందరితో బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, ఆ శాఖ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థినులతో అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్య నారాయణ చౌరస్తా మీదుగా మినీ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, డిపిఆర్ఓ రషీద్, డిసిపివో కరిష్మా, సీనియర్ అసిస్టెంట్ విద్యా ప్రకాష్, ఈ ఓ శ్రీలత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నరసింహులు, సఖి కేంద్ర అడ్మిన్ క్రాంతి రేఖ, జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు, ఎఫ్ ఆర్ వో సాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది లక్ష్మీకాంత్, వెంకట్, గణేష్, నరేష్, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.




# రైతుల కోసం రూ.5 భోజన పథకం ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆకలితో ఉండొద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల అన్నపూర్ణ భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు.

బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల మధ్యాహ్న భోజన పథకాన్ని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి. ఫసియోద్దీన్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ కు అధికంగా ధాన్యం వచ్చినప్పుడు తాము మార్కెట్ లో పర్యటించగా రైతులు ఆకలితో ఉన్నట్లు గుర్తించామని, వెంటనే తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విషయాన్ని చెప్పగా హరే రామ హరే కృష్ణ సంస్థతో మాట్లాడి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ని 33 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏర్పాటు చేయగా నాటి నుంచి రైతులకు విశేషమైన సేవలు అందిస్తుందని అన్నారు. పట్టణానికి దూరంగా మార్కెట్ ఉండటంతో రైతులు ధాన్యం వద్ద నుంచి వెళ్లలేక ఆకలితో ఉంటున్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ లో ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఈ మధ్యాహ్నం భోజనం ఐదు రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు. రైతులకు తాను న్యాయం చేయగలనని ఉద్దేశంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించారని అన్నారు. పదేండ్ల అధికారంలో లేకున్న రైతుల కోసం ఎంతో పనిచేశానని తెలిపారు.

రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు 138 ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి 17శాతం తేమ కలిగిన ధాన్యానికి ప్రభుత్వం 2380 మద్దతు ధర ఇస్తుందన్నారు. ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యాన్ని సైతం తీసుకువచ్చి సూర్యాపేట మార్కెట్ లో రైతులు విక్రయించే పరిస్థితి నెలకొందన్నారు. నాడు మంత్రిగా ఉన్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్సార్ ను ఒప్పించి శ్రీరామ్ సాగర్ కాల్వలను సూర్యాపేటకు సుకువచ్చారని, వాటిల్లో వచ్చిన నీటికి పదేళ్ల బీఆర్ఎస్ నాయకులు పూజలు చేసి తామే తెచ్చామని చెప్పారన్నారు. ఎస్సారెస్పీ జలాలు తెచ్చిన ఘనత దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతులకు సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలందరూ తినేలా చేసిన ఘనుడని అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఇప్పటికే సీసీ కెమెరాలు, గాల్వాన్ షెడ్ తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో 37 లక్షల వ్యయంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ సహాయ కార్యదర్శి మేకల వెంకట్ రెడ్డి, యుడిసి ఖాసిం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ, ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం, ముప్పారపు నాగేశ్వర్ రావు, సంధ్య, లింగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- మొదటిదశ నామినేషన్ల ప్రక్రియ పరిశీలన**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 27 ( జనం సాక్షి)**

స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. అక్కడి బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నామినేషన్స్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో మార్క్ చేసి, ఎవ్వరిని లోపలికి అనుమతించకూడదని తెలిపారు. నామినేషన్స్ సమర్పించే అభ్యర్థులను ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతించాలని అన్నారు. అభ్యర్థి వెంబడి ముగ్గురు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, క్రికెట్ కిట్స్ వంటివి పంపిణీ చేసి, ఓటర్లను మభ్యపెట్టిన, ప్రలోభాలకు గురిచేసినట్లు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఒకవైపు వృధా మరొక వైపు ప్రజల వ్యధ

**నీటి సమస్య పట్టించుకోని జిన్నారం మున్సిపల్ కమిషనర్**

**జిన్నారం, నవంబర్ 27 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలో ఒక విచిత్రమైన సమస్య నెలకొంది జిన్నారం గ్రామంలో నీటి కొరత అధిగమించడంలో పూర్తిగా విఫలమైన జిన్నారం మున్సిపల్ కమిషనర్ జిన్నారం మున్సిపల్ పరిధిలోని జిన్నారం గ్రామంలో ఒకవైపు నీటి సమస్య తీవ్రంగా ఉంటే మరోవైపు జిన్నారం సుభాష్ చంద్రబోస్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ నుండి ఓవర్ ఫ్లో అవుతూ వృధా అవుతుందని గ్రామ ప్రజలు దీనిపైన అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన సమస్య నివారణ చేయకుండా ఆ నీటిని వృధా కాకుండా నీరుని ప్రజలకు ఎలా సరఫరా చేయాలన్న విషయంపై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు జిన్నారం గ్రామంలో సుభాష్ చంద్రబోస్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుండి రోజులో కనీసం 10 గంటలు వాటర్ ట్యాంక్ ఓవర్ ఫ్లో అవుతూ నీరు వృధాగానే పోతుందని దీనిపైన చర్యలు తీసుకోకుండా సమస్యను మరింత జటిలం చేస్తూ నీటి సమస్యను తీర్చలేకపోతున్నారు గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే నీరులు మానువల్స్ అన్నీ కూడా లీకేజ్ ల ద్వారా నీరు కలుషితం అవుతుంది ఇప్పటికైనా కమిషనర్ గారు స్పందించి వీటి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల మాక్ డ్రిల్

అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్



**మక్తల్, నవంబర్ 27 (జనంసాక్షి)**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మక్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో మక్తల్ పోలీసులు, ప్రత్యేక సాయుధ బలగాలు కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పీ యండి రియాజ్ హుల్ హక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అనూహ్య పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్, ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై ఎలా ఫైర్ చేయాలి, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. ఈ మాక్ డ్రిల్‌లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, అశోక్ బాబు, రమేష్,రేవతి, ఆర్ ఎస్ ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి

- శారద,డీడబ్ల్యువో, సీడీపీవో సిద్దిపేట



**నంగునూరు, నవంబర్ 27(జనం సాక్షి)**

అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు పిల్లల తల్లులతో పాటు ఐదేళ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందని సిద్దిపేట డీడబ్ల్యువో, సీడీపీవో శారద తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి మన ఊరు మన అంగన్వాడీ కళాజాత కళాకారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అంగన్వాడి టీచర్ తోట పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో, సీడీపీవో శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అంగన్వాడీలో గర్భిణీ నమోదు నుంచి వాళ్లకు ఇచ్చే ఒకపూట భోజనం, గుడ్డు, పాలు అందిస్తున్నట్లు కళా ప్రదర్శనల ద్వారా వివరించారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వయసు పిల్లలకు ఇచ్చే బాలా, 16 కోడి గుడ్లు వంటి వాటిపై అవగాహన కల్పించారు. అంగన్వాడీలకు వచ్చే ఐదు సంవత్సరాల లోపు వచ్చే పిల్లలకు ఒకపూట భోజనం ఇస్తున్నట్లు కళా ప్రదర్శన ద్వారా తెలిపారు. తల్లులకు ఇచ్చే సలహాలు, సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు భాస్కర్, రాజలింగం, లింగం, శిరీష, పోషణ అభియాన్ ప్రతినిధి శ్రీనివాస్, నవత, సుప్రజ, అంగన్వాడీ నంగునూరు పర్యవేక్షకురాలు,రజిత, అంగన్వాడీ టీచర్లు ఇందిర, ఎస్.లక్ష్మి, ఎం.లక్ష్మి, చంద్రకళ లింగమ్మ, పద్మ, రేణుక, నిర్మల, ఉత్తర, పద్మ, విమల, రాజమల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అందరికీ ఇవ్వాలి



**మక్తల్, నవంబర్ 27 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం యాసంగిలో శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు విస్తీర్ణం లెక్కించి రబీ సీజన్ లో పంటలు వేసిన వారికి మాత్రమే రైతు భరోసా అందించే ఆలోచన సరియైనది కాదు అని సామా జిక కార్యకర్త హెచ్.నర్సింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ ప్రభుత్వా నికి రైతు భరోసా ఇవ్వడానికి భారం అయితే భూమి వందల ఎకరాలు సాగు చేసిన కూడా కేవలం 5 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా పరిమితి పెట్టి 5 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. వరి ధాన్యానికి సంచులు సరఫరా చేసి రైతులకు ఇబ్బంది లేకుండా వడ్లు కొనాలని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కేటాయింపులో అన్యాయం : బీసీ సంఘం



**కొండాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి )**

కొండాపూర్ సర్పంచి ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లతీరని అన్యాయం చేశారని కనీసం ఒక్క వార్డు కూడా బీసీలకు కేటాయించలేదని సైదాపూర్ లో బీసీలే లేరా అని బీసీ సంఘం నేత లక్ష్మణ్ గౌడ్ అన్నారు. గురువారం పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలు బీసీలకు రిజర్వేషన్ల కేటాయింపులు అన్యాయంపై పంచాయతీ కార్యాలయం ముందు బీసీ కులస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నేత లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ రిజర్వేషన్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం చేశారని కొండాపూర్ మండలంలో చాలా గ్రామాల్లో బీసీలకు ఎక్కడ న్యాయం జరగలేదన్నారు. సైదాపూర్ గ్రామపంచాయతీలో పార్టీ వార్డులు ఉండగా ఒక వార్డు సభ్యునిగా కూడా బీసీలకు అవకాశం కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం బీసీలపై చిన్న చూపు చూస్తుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం బీసీలకు ఎన్నికల్లో రిజర్వేషన్లలో సైదాపూర్ లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కులస్తులు విట్టల్, కృష్ణయ్య, నారాయణ, మునీర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాల పరిశీలన

**రాజాపూర్, నవంబర్ 27(జనంసాక్షి) :** రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ కాత్యాయని దేవి ఐఏఎస్ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత ప్రారంభం రోజున రాజాపూర్ మండల కేంద్రంలో, రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీల్లో నామినేషన్ కేంద్రాల పరిశీలన చేశారు. నామినేషన్ పత్రాలు,అభ్యర్థులు పోటీలో ఉండాలంటే కావలసిన పత్రాలు, సమాచారం నామినేషన్ కేంద్రాల్లో తెలిసేలా ఏర్పాటు చేయాలని ఎలక్షన్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి తో పాటు రాజాపూర్ మండల తహశీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఎంపీఓ వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## పరిశ్రమల భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

పాత పారిశ్రామిక వాడలను డెవలప్మెంట్ చేయక భాగ్యనగరంలో అమ్మేయడానికి సిద్ధపడ్డ ప్రభుత్వం, మళ్లీ 150 ఎకరాలు,200 ఎకరాలు అంటూ పల్లెటూర్లోకి వచ్చి చిన్న , సన్న కారు రైతుల నుంచి భూములు తీసుకోవాలన్న ఆలోచనని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ,బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే,తోట చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓడెల మాణిక్ రావు,నాయకులు శ్రీనివాస్, కూచని సతీష్,శ్రీశైలం యాదవ్,కార్యకర్తలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకుల నియామకం

జిల్లాకు విచ్చేసిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 27 (జనం సాక్షి)**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణను నిస్పాక్షికంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులను సంగారెడ్డి జిల్లా పరిశీలకులుగా నియమించింది.జిల్లాకు పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్ అధికారి పి. ఉదయ్ కుమార్ ను, వ్యయ పరిశీలకులుగా జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. రాకేష్‌ను నియమించింది. ఎన్నికల ప్రక్రియలో సాధారణ పర్యవేక్షణ, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలకులు పర్యవేక్షిస్తారు. ఎన్నికల పరిశీలకులు ఇద్దరూ జిల్లాకు వచ్చారు.గురువారం సాధారణ పరిశీలకులు పి. ఉదయ్ కుమార్, ఐఏఎస్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి కంది మండలం కవలంపేట గ్రామంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను,నామినేషన్లను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని వారు సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు. వ్యయ పరిశీలకులు జి.రాకేష్ సంబంధిత అధికారులతో సమావేశమై ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా పై నిఘా ఉంచాలన్నారు. నిబంధనల మేరకు పారదర్శకంగా నడుచుకోవాలని ఆదేశించారు.



# ఆంగ్ల భాష నేర్చుకుంటే ప్రపంచాన్ని చుట్టి రావచ్చు



నంగునూరు, నవంబర్ 27, (జనం సాక్షి) ఆంగ్ల భాషను నేర్చుకున్న వ్యక్తి ప్రపంచం చుట్టి రావడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టీఏ) నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో జూనియర్ (6,7,8 తరగతులు), సీనియర్ (9,10 తరగతులు)విద్యార్థులకు మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎడిక్వెస్ట్ టాక్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈఎల్టీఏ నంగునూరు మండల అధ్యక్షుడు జి. కన్యాలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, మగ్దుంపూర్, గట్లమల్యాల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషతో పాటు ఆంగ్లం నేర్చుకోవాలని సూచించారు. నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని చెప్పారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్.ఎం. దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు తరచూ ప్రతిభా పరీక్షలు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కొంటారని చెప్పారు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా జరిగే ప్రతిభా పరీక్షలను రాయడం వల్ల పోటీ పరీక్షల విధానం తెలుస్తుందని అన్నారు. ఎడిక్వెస్ట్ టాప్ కాంపిటీషన్ లో జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి జూనియర్ విభాగంలో నంగునూరు ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్.సిరి, సీనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ నర్మెట్టకు చెందిన ఆర్.జశ్విత మొదటి స్థానంలో నిలిచారు. కేజీబీవీ మోడల్ స్కూల్స్ సీనియర్ విభాగంలో టీజీఎంఎస్ అక్కినపల్లికి చెందిన కె.వెన్నెల, జూనియర్ విభాగంలో జె.మనోజ్ఞ మొదటి బహుమతులు గెలుచుకున్నారు. తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ రాత పరీక్ష పోటీలలో జడ్పీ పాఠశాలల విభాగంలో జూనియర్ విభాగంలో నంగునూరు ఉన్నత పాఠశాలకు చెందిన వై.భార్గవ రెడ్డి, సీనియర్ విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాలకు చెందిన వై.ప్రణవి మొదటి బహుమతి ని అందుకున్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలల నుంచి జూనియర్ విభాగంలో నర్మెట కేజీబీవీకి చెందిన ఎస్.శిరీష, సీనియర్ విభాగంలో నర్మెట కేజీబీవీకి చెందిన ఎస్.శ్రీజ ప్రథమ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డులు, ధ్రువపత్రాలను అందజేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వై.రాంగోపాల్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జి.కన్యాలాల్ మాట్లాడుతూ మండల స్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు డిసెంబర్ 18వ తేదీన సిద్దిపేటలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు వి.ప్రభాకర్ రెడ్డి, భూపతిరెడ్డి, ఆశ్రఫ్, వనిత, సుశీల, హమీదా బేగం, సుధాకర్ పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో బీరు సీసాలు



**అమరచింత జనం సాక్షి నవంబర్ 27**
మునిసిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీర్ సీసాలు మద్యం బాటిల్ లు పడి ఉన్నాయని .అమరచింత మండల బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు. మద్యం ప్రియులు పాఠశాలలను కూడా రెస్టారెంట్ దాబాలుగా వాడుతున్నారని దీనిని నివారించాలని ఆయన ఒక ఆయనప్రకటనలో తెలిపారు. పాఠశాలలో రాత్రులు పోలీసులు పర్యవేక్షించి మద్యం సేవించే వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలి

- జిల్లా వ్యయ పరిశీలకులు రాజేష్ బాబు

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనం సాక్షి)**
గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ఓపెన్ చేసేలా అసిస్టెంట్ ఎక్స్పెండచర్ అబ్జర్వర్ లు తగు సూచనలు చేయాలని జిల్లా వ్యయ పరిశీలకులు రాజేష్ బాబు అన్నారు. గురువారం ఐడిఓసి లోని మినీ మీటింగ్ హాల్లో సర్పంచ్ ఎన్నికల వ్యయానికి సంబంధించి ఆయా మండలాల ఏఈఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు తో కలిసి శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తాను నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే తేదీ వరకు ఎన్నికల్లో ఖర్చుపెట్టిన వివరాలను తాను స్వయంగా కానీ, ఎన్నికల ఏజెంట్ ద్వారా కానీ సరైన ఖాతాను నిర్వహించాల న్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5000, అంతకుమించి జనాభా గల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి గరిష్టంగా రూ. 2.50 లక్షలలోపు, వార్డు అభ్యర్థి రూ. 50,000 లోపు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. 5000 కంటే తక్కువ జనాభా గల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి రూ. 1.50 లక్షల లోపు, వార్డు అభ్యర్థి రూ .30,000 లోపు ఖర్చు చేయాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ వ్యయానికి సంబంధించి వివిధ అంశాలపై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు, జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పకడ్బందీ బందోబస్తు : ఎస్పీ



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**
జిల్లాలోని హవెలి ఘనపూర్ ఎంపీడీఓ కార్యాల యంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు గురువారం ఆకస్మికంగా పరిశీలిం చారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించలని, నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా పనిచేయాలని సూచిం చారు. ప్రజలకు భద్రత, పారదర్శక వాతావరణం కల్పించడం ప్రతి పోలీస్ సిబ్బందిపైన ఉన్న ముఖ్య బాధ్యత అని,ఎన్నికలలో శాంతి భద్రతపరంగా పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదని, ఎన్నికల ప్రక్రియను భంగపరచే యత్నం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ గారు తెలిపారు. అలాగే ఎన్నికల సందర్భంగా అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాల వంటి ఘటనలను చూసిన వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఎస్పి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, హవెళిఘనపూర్ ఎసై నరేష్ ఉన్నారు.

# బాలికల భవిష్యత్తు కోసం సమాజం ముందుకు రావాలి

**మెదక్ బాలికల జూనియర్ కళాశాలలో బాల్యవివాహాలపై పోలీసుల అవగాహన సదస్సు**

**ప్రతి ఒక విద్యార్థిని ఇతరులకు అవగాహన కల్పించే అంబాసిడర్ గా మారాలి : అదనపు ఎస్పీ మహేందర్**




**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**
మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ రోజు బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధిం చిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించే ముఖ్య సమస్యగా గుర్తించిన నేపథ్యంలో, విద్యార్థి నుల్లో చట్టపరమైన అవగాహన, స్వీయ రక్షణ, బాలల హక్కులపై అవగాహనా కల్పించడం కొరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భ ంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విద్యార్థినుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, బాల్యవివాహాలపై సమాచారం లభించినా వెంటనే 100 నెంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని, బాలికల భవిష్యత్తు రక్షించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, సమాజం కూడా ఈ సమస్యను నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని అదనపు ఎస్పీ తెలిపారు. భరోసా, సాఖీ మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది బాల్యవివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలను వివరంగా విద్యార్థినులకు తెలియజేశారు. బాధితులకు అందించే న్యాయ సహాయం, కౌన్సిలింగ్, పునరావాస సేవలు, హెల్ప్లైన్ నంబర్లు వంటి ముఖ్య సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయ, బి డబ్ల్యు వో హేమ భార్గవి, ఎసై సుచిత, అధ్యాపకులు, షీ టీం, సఖీ, సిబ్బంది పాల్గొన్నారు.





## పదవులేమో వాళ్లకు... రాజకీయ పగలు ప్రతీకారాలు మాకా .. ?

ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో. పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం, ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు, ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది, కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు, అందుకే పల్లె ప్రజలు వివక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కష్టలతో జీవిస్తుంటారు. ఇలా వగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు




**సాధారణ ఎన్నికల పరిశీలకురాలు**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (జనం సాక్షి)** : జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టిన్నట్లు సాధారణ ఎన్నికల పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి, సెర్ప్ అదనపు సి.ఈ.ఓ కాత్యాయని దేవి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,౽ ంవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబులతో కలిసి నోడల్ అధికారుల తో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వ హణ కోసం నియమించిన నోడల్ అధికా రులతో ఎన్నికల ఏర్పాట్లను ఆమె సమీక్షించి సూచనలు చేశారు. జిల్లాలో మొదటి విడత ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు.

జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో మైక్రో ఆబ్జర్వర్ లు,వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కు నియమించిన స్టేజ్ 1,స్టేజ్ 2 ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ. లకు,పి.ఓ., ఏ .పి.ఓలకు నిర్దేశిత సమయం ప్రకారం శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని నోడల్ అధికారికి సూచించారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమై జేషన్ కు టీ.పాల్ సాఫ్ట్ వేర్ ద్వారా ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని, ఇందుకు గాలి,వెలుతురు ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ గ్రీవెన్స్ సెల్ ద్వారా ఎన్నికల నియమావళి అమలులో వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి మండలాలు,గ్రామాలకు చేరిందా ఆరా తీశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని,పోలింగ్ కేంద్రాలకు రూట్‌ల వారీగా పోలింగ్ సిబ్బంది,సామాగ్రి చేర్చేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని అన్నారు. అభ్యర్థుల ఎన్నికలల్లో ప్రచార వ్యయం పర్యవేక్షణకు సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు తగిన రిజిస్టర్ లు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉల్లంఘనలు లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు,ఎస్.ఎస్.టి బృందాలు తనిఖీలు నిర్వహిం చాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మండలాలు,నామినేషన్ల ఏర్పాట్లు, ఆర్వో,ఏ ఆర్వోల నియామకం, సిబ్బంది, ర్యాండమైజేషన్, శిక్షణ, సూక్ష్మ పరిశీలకుల నియామకం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అన్ని వివరాలను తెలియజేశారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎన్నికల కోసం హెల్ప్ లైన్ గ్రీవెన్స్ సెల్,మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,ఇతర నివేదికలను ఎప్పటికప్పుడు టి పోల్ ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా సూక్ష్మ పరిశీలకుల నియామకానికి సంబంధించిన వివరాలను, పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలు తదితర వివరాలను తెలిపారు. సమావేశం లో జడ్.పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు సమావేశం కు ముందు ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి రాజాపూర్,రంగారెడ్డి గూడెం,నవాబ్ పేట్ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# విజయం వైఫల్యానికి వ్యతిరేకం కాదు




**- డిఆర్‌డిపి, ఈజీఎంఎం ట్రైనర్ మహేష్**

గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనం సాక్షి) విజయం వైఫల్యానికి వ్యతిరేకం కాదు అని విజయం అనేది మెరుగైన చర్యల సారాంశం అని డిఆర్డిపి ఈజీఎం ఎం ట్రైనర్ మహేష్ విద్యార్థులతో అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గద్వాల జిల్లాలోని కేజీబీవి పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థినుల పరీక్షల కోసం ఉత్సాహభరితమైన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువు పట్ల సానుకూల దృక్పథం కోసం - ఇది చాలా కష్టం అని భావించకుండా నేను నేర్చుకుంటున్నాను ఇది నా జీవితాన్ని మారుస్తుంది అని సానుకూల దృక్పథంతో పలుమార్లు మనసులో అనుకుని చదువుకోవాలి. మొబైల్ ఫోన్, టీవీ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

అలసటగా ఉన్నప్పుడు చిన్నపాటి వ్యాయామం ద్వారా శారీరక శక్తిని పెంచుకొని తర్వాత మళ్లీ చదువుకోవడానికి ప్రారంభించాలని సూచించారు. లక్ష్యం స్పష్టంగా ఉంటే సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించవచ్చు అని అన్నారు.పనులను వాయిదా వేయకుండా ముందుగానే ప్రణాళికతో చదవడం అవసరమని సూచించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో డైరెక్టర్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మక్తల్, నవంబర్ 27 (జనంసాక్షి)** : మక్తల్ మండలంలోని ముసలయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ పెద్దలింగప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి పెద్ద లింగప్పను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పారేవుల మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పారేవుల మాజీ ఎంపీటీసీ ఆశిరెడ్డి, ముసలాయపల్లి బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కురువ వెంకటప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం.వెంకటేష్, అభిరామ్, వార్డు మెంబర్ సాకలి వెంకటేష్, కావాలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలన దిశగా బిజ్వారం



**మల్దకల్ నవంబర్ 27 (జనంసాక్షి) :** గద్వాల డిఎంహెచ్వో డాక్టర్.సంధ్య కిరణ్ మై ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంమల్దకల్ మండల పరిధిలో గురువారం బిజ్వారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎక్రే క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బిజ్వారం, మేకలసోంపల్లి, టీబి హై రిస్క్ పాపులేషన్‌ను అనుమాని తులకు ప్రత్యేక ఎక్రే రే పరికరము ద్వారా స్క్రీనింగ్ బిజ్వారం రైతు వేదికలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పొగ తాగువారు, మద్యపానం సేవించువారు,ఓల్డ్ టీబీ పేషెంట్స్,హై రిస్క్ ఏరియాలో ఉన్నవారికి,రక్తపోటు మరియు డయాబెటిక్ ఉన్నవారికి గుర్తించి వారికి 72 ఎక్సరే పరీక్షలు చేశారు. డాక్టర్ స్వరూపరాణి వైద్యాధికారిణి క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు,పాజిటివ్ వచ్చిన వారిని ఆరు నెలల పాటు వారికి మందులు సమయంలో ఇస్తూ ఫాలోపు ఉండాలని,ఒక్కరిని వదిలినా సమాజంలో టీబి వ్యాప్తి పెరిగిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రణిత,సూపర్వైజర్, శ్రీధర్,హెల్త్ అసిస్టెంట్లుజయ రాములు, దేవన్న పాల్గొన్నారు.

## ఎస్టి ఓటర్లను శంకరాయపల్లి తాండ పంచాయతీలో కలపాలి

**శంకరాయపల్లి తండాలో సర్పంచ్ ఎన్నికలపై అయోమయం**

**రిజర్వేషన్ సమస్యపై గిరిజనుల వినతి**

**సర్పంచ్‌గా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలి**



**జడ్చర్ల, నవంబర్ 27 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ తీర్మానం, నోటుసు లేకుండా మండల పరిధిలోని శంకరాయపల్లి తాండ ఎస్టి ఓటర్లను జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోకి బదులాయించిన ఎస్టి ఓటర్లను తిరిగి శంకరాయపల్లి తాండ గ్రామపంచాయతీలో కలిపి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని తాండా వాసులు గోపాల్ నాయక్, కిషన్ నాయక్ కోరారు. శంకరాయ పల్లి తండాలో సర్పంచ్ పదవి కోసం కేటాయించిన ఎస్‌టి రిజర్వేషన్ విషయంలో తీవ్ర అయోమయం నెలకొందని గురువారం గ్రామస్థులు సమష్టిగా జడ్చర్ల ఎంపీడీవో విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేసి సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయంలో శంకరాయపల్లి తాండ, శంకరాయపల్లిని కలిపి గ్రామ పంచాయతీగా గుర్తించినప్పటికీ, ఎలాంటి గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, నోటీసు ఇవ్వకుండా ఎస్‌టి ఓటర్ల జాబితాను జడ్చర్ల మున్సిపాలిటీ 9వ వార్డుకి బదిలీ చేయడం గ్రామస్తుల్లో అసంతృప్తిని కలిగించిందని, ప్రస్తుతం శంకరాయపల్లి తండాలో 8 వార్డులు, 65 మంది బీసీ ఓటర్లు ఉన్నప్పటికీ, సర్పంచ్ పదవిని ఎస్‌టి రిజర్వేషన్‌గా ప్రకటించడం ఎన్నికల ప్రక్రియను క్లిష్టం చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి చెందిన ఓటర్లను తిరిగి శంకరాయపల్లి తాండ ఓటర్ల జాబితాలో చేర్చి, స్థానిక గిరిజనులకు పోటీ చేసే అవకాశం కల్పించాల్సిందిగా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గతంలో 65 మంది ఓటర్లతో ఎప్పుడూ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించలేదని, ఈసారి కూడ స్పష్టత లేకుండా ముందుకు సాగితే పెద్ద సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగిస్తూ, రిజర్వేషన్ సమస్యపై వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను కోరారు.

## ప్రశాంతంగా మొదటి రోజు నామినేషన్లు

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల,ధరూరు, గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో మొత్తం 106 గ్రామపంచాయతీలకు గాను గురువారం 68 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు. అలాగే నాలుగు మండలాల పరిధిలో 974 వార్డు స్థానాలు ఉండగా 13 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. గద్వాల మండలానికి సంబంధించి 28 గ్రామపంచాయతీలలో మొదటి రోజు 28 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు. ధరూర్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు గాను 12 మంది అభ్యర్థులు,గట్టు మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 22 మంది అభ్యర్థులు,కేటీ దొడ్డి మండలంలో 23 గ్రామపంచాయతీలకు గాను ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు వేసారన్నారు. వార్డు స్థానాలకు సంబంధించి గద్వాల మండలంలో 248 స్థానాలకు పది మంది, గట్టు మండలంలో 262 స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేశారన్నారు. ధరూర్ మండలంలో 254,కేటీ దొడ్డి మండలంలో 210 వార్డు స్థానాలు ఉండగా మొదటి రోజు ఎవరు నామినేషన్ వేయలేదని తెలిపారు.

## మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నామినేషన్ దాఖలు

**వెల్దండ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్‌కు హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే**



**వెల్దండ నవంబర్ 27 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నామినేషన్ ఎన్నికల ఆర్‌ఓ అధికారి స్వీకరించారు. ప్రధాన మూడు పార్టీలో కాంగ్రెస్ అభ్యర్థి మొదటి నామినేషన్ దాఖలు చేసింది. నామినేషన్ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని నామినేషన్ వేయించారు. కాగా.. నామినేషన్ దాఖలు చేసే ముందు వెల్దండ మండల కేంద్రంలో గల బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దండ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎర్ర శ్రీను ముదిరాజ్, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, గుద్దేటి కిష్టాల్ , ముదిగొండ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తుదిశ్వాసవిడిచి కూడ సహాయపడదాం

**- మెడికల్ కళాశాలకు పార్థివదేహం దేహం దానం**

**వనపర్తి బ్యూరో నవంబర్ 27 జనంసాక్షి**

తాను నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి జీవించిన కాలం సహాయపడుతూ మరణించిన అనంతరం కూడా ఇతరులకు సహాయపడాలన్న సామాజిక స్పృహ తో వనపర్తి మెడికల్ కళాశాలకు చీర్ల రామచంద్ర(81)విశ్రాంతా రైల్వే ఉద్యోగి తన మృతదేహం దానం చేసేందుకు అంగీకారం తెలిపారు.రామ్ చందర్ కుమారుడు శ్రీధర్,కుటుంబ సభ్యులు తమ తమ తండ్రి చివరి కోరిక తీర్చాలనీ అనారోగ్యం తో మరణించిన తమ తండ్రి రామచందర్ మృతదేహాన్ని గురువారం కళాశాల వైద్య ప్రిన్సిపల్ మల్లికార్జున్,ప్రొఫెసర్లు,విద్యార్థుల సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు మాట్లాడుతూ మరణం అనంతరం మెడికల్ కళాశాలకు దానం చేయడం ద్వారా విద్యార్థుల వైద్య విద్య అధ్యయనంలో పరిశోధనలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనాటమీ హెచ్ ఓ డి హరికృష్ణ, ప్రొఫెసర్ ఆనంద్ దేవిడ్,కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేలను, మంత్రులను నిలదీద్దాం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్**



**జడ్చర్ల, నవంబర్ 27 (జనంసాక్షి):**
బీసీలకు కామారెడ్డి సభలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను నిలదీయాలని జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ అన్నారు. గురువారం జడ్చర్ల ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో బాలవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు గత ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించి, ఇప్పుడు బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజలు నేరుగా ప్రశ్నించాలని, అధికారంలోకి రాకముందు మాయ మాటలు చెప్పి అధికారం వచ్చిన తర్వాత బీసీలను విస్మరించిందని ఆరోపించారు. బీసీల పక్షాన పోరాడుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బడుగు బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తన స్వగ్రామమైన గొల్లపల్లి పంచాయతీలో వార్డు సభ్యుల రిజర్వేషన్లలో బీసీలకు భారీ అన్యాయం జరిగిందని, తక్కువ జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు వరుసగా రెండు సీట్లు కేటాయించగా, అధిక జనాభా ఉన్న బీసీలకు మాత్రం ఒక్కటే సీటు ఇవ్వడం ఏ న్యాయమని ప్రశ్నించారు. బీసీలపై దగా చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, బీసీల ఐక్యత, శక్తి ఏమిటో కాంగ్రెస్ నేతలకు తెలియజేయాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులు ఐక్యంగా కదిలి, బీసీ రిజర్వేషన్లు పెరిగేలా కట్టుబడి పనిచేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందని స్పష్టం చేశారు.

## దీక్ష దివస్‌ను జయప్రదం చేద్దాం...

**గద్వాల టౌన్ నవంబర్ 27 జనంసాక్షి**

జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 29న జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బిఆర్ఎస్వి నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కురువ పల్లయ్యతో కలిసి గద్వాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో – కేసీఆర్ సచ్చుడో అనే ఆత్మ గౌరవ నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29 నాడు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని,తెలంగాణ ఉద్యమం పెద్ద ఎత్తున ప్రారంభమై రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చాయని,విద్యార్థి లోకానికి చాటి చెప్పేందుకు ఈనెల 29వ తేదీన పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,ముని,గంగాధర్,రజిని బాబు,కామేష్,బిఆర్ఎస్వి నాయకులు ప్రకాష్,మహేష్,శ్రీను నాయక్, రాజు, సాయి, తిరుమలేష్ విద్యార్థులు పాల్గొన్నారు.




## సర్పంచులకు 30 గుర్తులు కేటాయింపు

**మల్దకల్ నవంబర్ 27 (జనంసాక్షి)**
గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నడంతో గ్రామపంచాయతీ సర్పంచులు పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ 30 గుర్తులను కేటాయించింది. వీటిలో చెప్పులు,చెత్త డబ్బా, బిస్కెట్,బెండకాయ,రింగు, కత్తెర, బ్యాటు, ఫుట్బాల్,లేడీస్ పర్సు,రిమోటు,టూత్ పేస్టు, బ్లాక్ బోర్డు, కొబ్బరితోట,వజ్రం, బకెట్,డోర్ హ్యాండిల్స్ టీ జాలి,చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైటు, బ్రష్,బ్యాట్స్మెన్, పడవ,ఫ్లూటో,చైన్, బెలూన్, స్టాంప్స్, స్పానర్, గుర్తులున్నాయి.వార్డు అభ్యర్థులకు 20గుర్తులు కేటాయించారు. వచ్చేనెల 11, 14,17 తేదీల్లో జరిగే సర్పంచ్,వార్డు సభ్యులకు గుర్తులనుకేటాయించనున్నారు.

## విద్యార్థులకు ఉద్యోగ అవగాహన

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనం సాక్షి)**



గద్వాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్మాన్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉద్యోగ అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టీ. రామ్మోహన్ ముఖ్య అధిదిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్, వ్యక్తిగత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని తెలియజేశారు.
ఈ సందర్భంగా నిర్మాన్ ఆర్గనైజేషన్ ట్రైనర్ శ్రీ వీర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై, ఇంటర్వ్యూలో ఎలా ప్రవర్తించాలి, రిజ్యూమ్ తయారీ, స్వీయ విశ్వాసం పెంపొందించుకునే విధానం వంటి అంశాలపై విపులంగా వివరించారు. అలాగే ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, కళాశాల నుంచి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ అవగాహన సదస్సును విజయవంతం చేశారు.

## అపర తిరుపతి మల్దకల్ ఆదిశిలాక్షేత్రం శ్రీ విశ్వ వల్లభ తీర్థులు

**మల్దకల్ నవంబర్ 27 (జనంసాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపర తిరుపతిగా విలసిల్లుతున్నదనీ శ్రీమన్ మధ్వాచార్య పూల మహాసంస్థానం సోదిరాజ మఠాధితులు పరమ పూజ్య శ్రీ శ్రీ విశ్వ వల్లభ తీర్థులు అన్నారు.గురువారం మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డిఅర్చకులు భక్తులు పూర్ణకుంభం స్వాగతం పలికారు.అనంతరం స్వామీజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులకు అనుగ్రహం చేసి వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు స్వామీజీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,మధుసూదనాచారి రమేష్ చారి,అనిల్,పట్వారి శ్రీకాంత్,బాబురావు,రవి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమీన్ పూర్ ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కన్వీనర్‌గా సృజన్ గౌడ్



**అమీన్పూర్, నవంబర్ 27 (జనం సాక్షి)**
అమీన్పూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆత్మనిర్బార్ భారత్ అభియాన్ కన్వీనర్ గా అనుగుల సృజన్ గౌడ్ ను నియమించారు. గురువారం సృజన్ గౌడ్ ను ఎమ్మెల్సీ చిన్నమెయిల్ అంజి రెడ్డి, సంగారెడ్డి భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సతీష్ గౌడ్ ను వారితో పాటు అమీన్పూర్ భాజపా మండల అధ్యక్షులు ఈర్ల రాజు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కన్వీనర్ గా ఎన్నికైన సృజన్ విదేశీ వస్తువులను వాడకుండా మన స్వదేశీ వస్తువులను వాడే విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మనం ఏ బాధ్యత తీసుకున్న దానికి న్యాయం చేసే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఈర్ల రాజు మాట్లాడుతూ అమీన్పూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఎన్నెన్నో పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ ఫోన్ అందజేత

**శ్రీరంగాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన విష్ణుకు చెందినటువంటి రెడ్మీ మొబైల్ 13 5 2025 రోజున మొబైల్ మిస్సైంది. అట్టి విషయాన్ని సిఈఐఆర్ ద్వారా పోర్టులో నమోదు చేసుకోగా అట్టి మొబైల్ బాధితునికి 27 నవంబర్ 2025 రోజునపోలీస్ లెవెల్ ఎస్ వాసుదేవుడు పిసి నెంబర్ 23 99 విష్ణు నివాసానికి వెళ్లి వారికి ఫోన్ను అందించడం జరిగినది.



## పల్లకిసేవలో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

**మల్దకల్ నవంబర్ 27 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం పల్లకి సేవలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను దశమి కట్ట దగ్గరకు ఊరేగించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్యచంద్రారెడ్డి,అర్చకులు రమేష్ చారి, మధుసూదనాచార్యులు పాల్గొనగా,ఈ కార్యక్రమంలో అరవింద్ రావు, చంద్రశేఖరరావు, అనిల్,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.





## జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, నవంబర్ 27 జనం సాక్షి:**
తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి 2026న నిర్వహించనున్న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య బి సురేష్ లాల్ తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తో కలిసి ఆవిష్కరించారు. గురువారం విశ్వవిద్యాలయంలోని అర్ధశాస్త్ర విభాగంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా సురేష్ లాల్ మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించాలనే సంకల్పం గొప్పదన్నారు. సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,బంగారు నంది అవార్డు గ్రహీత డాక్టర్ వేముల తిరుపతి రెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ జోనగోని యాదగిరి గౌడ్,డాక్టర్ సుద్దాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు.. 13 నామినేషన్లు

**- ప్రక్రియను పరిశీలించిన జిల్లా యంత్రాంగం**



**పాపన్నపేట, నవంబర్ 27 (జనంసాక్షి) :**
మహా సంగ్రామ పోరు మొదలైంది. మెదక్ జిల్లాలో అతి పెద్ద మండలం పాపన్నపేట మండలంలో 40 గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకు గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు 13 స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈనెల 29 వరకు అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో మొదటి దశ గ్రామ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్ .. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్,డిపిఓ యాదయ్య తో కలిసి ఆమె ఎన్నికల సంబంధిత ప్రక్రియ తీరును పరిశీలించి మాట్లాడారు. గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు,పొరపాట్లు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని, నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ .. రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నిబంధనల మేరకు జిల్లాలో పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,ఎంపీవో శ్రీశైలం,పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# సదాశివపేట మండలంలో తొలిరోజు 21 నామినేషన్లు

**సదాశివపేట నవంబర్ 27(జనం సాక్షి)**
సదాశివపేట మండలంలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. గురువారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. సదాశివపేట మండలంలోని 30 గ్రామాల్లో సర్పంచ్ లకు 21, వార్డు మెంబర్లకు 5 నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సర్పంచ్ కు ఒకరు నామినేషన్ వేయగా, 12వార్డు మెంబర్లకు ఇద్దరు నామినేషన్లు వేశారు.అదే విధంగా గ్రామాల వారీగా సర్పంచ్,వార్డు మెంబర్ ల వివరాలు..బొబ్బిలిగామ గ్రామంలో సర్పంచ్ కు 1, ఏటిగడ్డ సంగంలో సర్పంచ్ కు 1, వార్డు మెంబర్ కు 1, మాలపాడు సర్పంచ్ కు 1,ఎల్లారం గ్రామంలో సర్పంచ్ కు 1, ముబారక్పూర్ ఏ గ్రామంలో సర్పంచ్ కు 3, మిల్గిరి పేట్ సర్పంచ్ కు 1, కోనాపూర్ గ్రామంలో సర్పంచ్ కు 1, అంకెన్ పల్లి గ్రామంలో సర్పంచ్ కు 1, చందపూర్ గ్రామంలో సర్పంచ్ కు 1, నాగులపల్లి గ్రామంలో సర్పంచ్ కు 1,వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ కు 1,నిజాంపురం గ్రామంలో సర్పంచ్ కు 2, మాచిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కు 1, ఇబ్రహీతాబాద్ గ్రామంలో సర్పంచ్ కు 1, పెద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ కు 1, వార్డు మెంబర్లకు 2,గొల్లగూడెం గ్రామంలో సర్పంచ్ కు 1 నామినేషన్లు వేశారు.

# తొలి రోజు సర్పంచ్‌కు 55, వార్డు సభ్యులకు నాలుగు దాఖలు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**




జిల్లావ్యాప్తంగా మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీలకు 55 సర్పంచులకు, నాలుగు వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. ఆరు మండలాల్లోని అల్లదుర్గ్ లో 6 సర్పంచ్, రేగోడు మండలంలో 7 సర్పంచ్, శంకరంపేట ( ఏ) 8 సర్పంచ్, టేక్మాల్ 5 సర్పంచ్ , 1 వార్డు సభ్యులు, పాపన్నపేట 13 సర్పంచ్ హవేలి ఘనపూర్ 16 సర్పంచ్ ,3 వార్డు సభ్యులు జిల్లా వ్యాప్తంగా 55 సర్పంచ్లు,వార్డు సభ్యులు 4 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను ఈ నెల 27వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ, ఎంసిసి టీములు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలు నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఏదేని ఫిర్యాదులు కు 24 గంటలు పని చేయు విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9391942254 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

## కంది గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీరామ్ సాయి నామినేషన్ దాఖలు



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 27 (జనం సాక్షి)**
కంది గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీరామ్ సాయి గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటైనింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకంతో కంది గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని ప్రజలు ఆశీర్వదించి యువకులకు అవకాశం ఇవ్వాలని కోరారు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలు ఈసారి అవకాశాన్ని ఇవ్వాలని కోరారు

## తొగర్ పల్లిలో సర్పంచ్ అభ్యర్థి గౌండ్ల దివ్యవాణి

**కొండాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి) :** మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్ సతీమణి గౌండ్ల దివ్యవాణి, గురువారం ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యు.ప్రభాకర్, విట్టల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కోట ప్రభాకర్, గ్రామ పలువురు పెద్దల సమక్షంలో విజయవంతంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గౌండ్ల దివ్య వాణి, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.





## కూచారం గ్రామంలో బిసిలకు మోసం

**తూప్రాన్ నవంబర్ 27( జనం సాక్షి)**

కూచారం గ్రామ పంచాయితీలో 10 వార్డులు ఉండగా బీసీలకు కేవలం ఒక్క వార్డు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు దాసరి నరేష్ ముదిరాజ్ , నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు ల రిజర్వేషన్లలో కూచారం గ్రామంలో బీసీలకు అన్యాయం జరిగిందని, 60 శాతం పైగా బీసీలు తమ గ్రామంలో ఉంటే కేవలం ఒక్క వార్డు కేటాయించడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా మనోహరాబాద్ ఎంపీడీవో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గ పునః పరిశీలించి మూడు వార్డులు బీసీలకు కేటాయించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కూచారం గ్రామ మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, బీసీ నాయకులు అర్కల రమేష్ ముదిరాజ్, వడ్డే యాదగిరి, వంగల శ్రీనివాస్ గౌడ్, అనంతారం వీరేష్ గౌడ్, అనంతారం నరేష్ గౌడ్, చాకలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు రవళి

**- అభినందించిన బీజేపీ నాయకులు**



**హుస్నాబాద్ నవంబర్ 27 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనివాస్ కూతురు పచ్చిమట్ల రవళి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో మూడవ స్థానం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. వచ్చే నెలలో ఒడిశాలో జరగనున్న జాతీయ సైక్లింగ్ పోటీలకు హాజరయ్యేందుకు అవసరమైన రవాణా ఖర్చుల గురించి రవళి కుటుంబ సభ్యులు తెలిపిన వెంటనే, బీజేపీ నాయకులు ఆమెకు ఆర్థిక సహాయం అందించారు. రవళిని శాలువాతో సత్కరించిన శంకర్ బాబు, జాతీయ స్థాయిలో విజయం సాధించి హుస్నాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ హుస్నాబాద్ ఉపాధ్యక్షుడు బోడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించరాదు : ఎస్సై

**చిలప్ చేడ్,27నవంబర్ జనంసాక్షి :** మండల పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయం చేస్తున్న మూడు కిరాణా దుకాణాలపై విశ్వసనీయ సమాచారంతో ఎస్సై నర్సింలు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గంగారం గ్రామంలో మంగలి శ్రీకాంత్ కిరాణా షాపులో బీర్, ఐఎంఎల్ సహా మొత్తం 3.28 లీటర్లు మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఫైజాబాద్ గ్రామంలో రామస్వామి సుధాకర్ గౌడ్ షాపు నుండి 23.4 లీటర్లు బీర్ స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామంలో రామస్వామి అశోక్ గౌడ్ హోటల్ లో 4.74 లీటర్లు మద్యం పట్టుబడింది. కేసులు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



## బాలలం మేము బాలలం పాట ఆవిష్కరణ

**బెజ్జంకి,నవంబర్ 27,(జనంసాక్షి):**

మండల కేంద్రంలోని గుండారం గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా చిత్రీకరించిన బాలలం మేము బాలలం ఆడియో వీడియో పాటను మండల విద్యాధికారి మహతీ లక్ష్మి తోపాటు,పాట రచయిత ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ళ రాజేశం తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం మహతి లక్ష్మీ మాట్లాడుతూ విద్యతో పాటు వినూత్నమైన అంశాలతో విద్యార్థుల ఎదుగుదలకు పాటుపడాలని అన్నారు.నేటి బాలలే రేపటి భావితరాల భవిష్యత్తు పౌరులని మంచి మాటతో,మంచి పాటతో వీళ్లను తీర్చిదిద్దే బాధ్యత మన ఉపాధ్యాయుల చేతులలో ఉంటుందని అన్నారు.చిన్నారులు చేసిన నృత్యం ఆడియో వీడియో రూపంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారు.పాట రచయిత ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ళ రాజేశం



మాట్లాడుతూ కల్మషం లేని బాలల భవిష్యత్తు కోసం మరిన్ని మంచి పాటలు రచనలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,రామంచ రవీందర్,చౌదరం తిరుపతి,రాజేందర్, తిరుమలేశ్,సంధ్యారాణి,అనిత,శిరీష,హరీష,శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉపన్యాస్య పోటీల్లో విద్యార్థులు ప్రతిభ

**మల్లకల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్కూర్ విద్యార్థులు జూనియర్ విభాగములో 7వ తరగతి విద్యార్థిని సమీరా బేగం,ఒలింపియాడ్ విభాగములో నాని ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. సీనియర్ విభాగములో ఒలింపియాడ్ విభాగములో గ్రేసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లకల్,విద్యార్థిని ప్రథమ స్థానం ఉపన్యాస పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి విద్యార్థి మహేష్ ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.విజేతలకు మండల విద్యాధికారి సురేష్ ప్రశంసా పత్రములు అందజేశారు.ఈ కార్యక్రమములో న్యాయ నిర్ణేతలుగా ప్రవీణ్ కుమార్,గీతలు వ్యవహరించారు.ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుమలత ,వెంకట్రాములు భరత్ కుమార్,ప్రసన్న కుమార్ ,రమణమ్మ,జయమ్మ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**తూప్రాన్ నవంబర్ 27( జనం సాక్షి) :** తూప్రాన్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 టచ్ రగ్బీ పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి దాదాపు 200 మంది క్రీడాకారిణిలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపిన క్రీడాకా రిణీలు, క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, సౌందర్య, శ్రీనివాసులు సంయుక్త ప్రకటన తెలిపారు. బాలికల విభాగంలో ఎంపికైన క్రీడాకారిణిలు ఆశ్రిత,స్ఫూర్తి, నమ్రూన్, ప్రశాంతి,మనస్విని, వైష్ణవి, నిషిత, రాజేశ్వరి, శాశ్విత, నందిని, శ్రీవల్లి, ప్రణవ్య, స్టాండ్ బైగా ప్రవస్తి, హేమలత, అలేఖ్య, నందిని, మైత్రి , ధనుషా ఎంపికయ్యారు. బాలుర విభాగంలో ఎంపికైన క్రీడాకారులు రిశాంక్, సాయి రిస్వత్, అభిషేక్, సాత్విక్,నవదీప్, గౌతమ్, రిషి, నమృత్ రెడ్డి, చరణ్, బద్రీనాథ్, చందు స్టాండ్ బైగారిత్విక్,అజయ్, సాత్విక్,అభిషేక్, మహేష్ ఉన్నారు. ఎంపికైన బాలికలకు మెదక్ రెసిడెన్షియల్ స్కూల్లో క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, బాలురకు తూప్రాన్ బాలుర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుంది అని వారు తెలిపారు.క్యాంప్ తరువాత ఇందులో మంచి ప్రతిభ చూపిన 12 మంది బాలికలను,12 బాలురను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సుహాసిని,జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ కు రిఫరీలుగా నవీన్, మహేష్, నరేష్, శ్రీనాథ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పీ.డి రమేష్, నిజాంపేట్ పీ.డీ ప్రవీణ్,పీఈటీలు నిర్మల, సరిత, శిల్ప ,చంటి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

జడ్చర్ల, నవంబర్ 27 (జనంసాక్షి):: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సెయింట్ పాల్ స్కూల్ సమీపంలో నవజీవన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏనుగొండ ఎస్వీఎస్ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సాగిన ఈ శిబిరానికి స్థానికులు భారీ సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు. కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి వైద్య పరీక్షలు, దంత పరీక్షలు, షుగర్, బీపీ తదితర విభాగాల నిపుణ వైద్యులు రోగులకు ఉచిత పరీక్షలు చేసి అవసరమైన మందులను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ రాజారెడ్డి, నవజీవన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వాహకులు వైద్య శిబిరం విజయవంతం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.



కార్యక్రమంలో డాక్టర్లు యశస్విని, అనూష, అరుణ్, వర్ష, తిరుపతమ్మ, రాజేశ్వరి, సాయికిరణ్, చక్రి, స్నేహ, మురళి, రమణ వాని, విజయ్, నిర్వాహకులు మర్తా డేవిడ్, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాంధి నగర్ పాఠశాలను సందర్శించిన డిఇఓ

మెదక్, నవంబర్ 27 (జనం సాక్షి):

మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి విజయ సందర్శించారు. తరగతి గది బోధనా అభ్యసన ప్రక్రియను గమనించి పాఠశాలలో బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిడ్ లైన్ పరీక్ష నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలను తెలియ జేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలియ జేయడం జరిగింది. ప్రభుత్వం పాఠశాల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నోటు పుస్తకాలను కూడా అందించడం జరిగింది అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన బోధన జరుపుతున్నామని తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. సెల్ ఫోన్ వాడకం, టివి చూడటం తగ్గించి చదువు పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య ఒకటే



మన భవిష్యత్తును మార్చుతుంది అని చెప్పారు. ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి



**- సిపిఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పిలుపు**

**హుస్నాబాద్, నవంబర్ 27 జనం సాక్షి:** డిసెంబర్‌లో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిపిఐ తరఫున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి కృషి చేయాలని సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మండలంలోని మహ్మదపూర్, నాగారం, పోతారం(ఎస్), మీర్జాపూర్, జిల్లెల్లగడ్డ, పందిల్ల, బంజెరుపల్లే గ్రామాల్లో సిపిఐ గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ,"సిపిఐ నిలబెట్టిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువతి-యువకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అందరూ ఒకే లక్ష్యంతో కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. సిపిఐ గ్రామస్థాయిలో బలమైన ప్రజా ఆధారాన్ని నిర్మించుకోవడం, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే స్థానిక నాయకత్వాన్ని ముందుకు తేవడమే పార్టీ ముఖ్య లక్ష్యమని గడిపె మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నేతలు -అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పిట్టల ప్రసాద్, ఇంద్రాల మల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యుడు పిట్టల సుధాకర్, గ్రామశాఖ కార్యదర్శులు పిట్టల మొగిలయ్య, ఇజ్జగిరి కిష్టయ్య, జంగ విజయ, గుడిపెల్లి రమేష్, కొలుగూరి కొమురయ్య, పుదరి రఘుపతి, బింగి సమ్మయ్య అలాగే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలో పోటీ : సిపిఐ**




సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక సంస్థల ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి స్థానానికి సిపిఐ పార్టీ పోటీ చేయనున్నట్లు సిపిఐ నియోజక వర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ ప్రకటిం చారు. హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి-సింగి రెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. కొహెడ, చిగురు మామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదే వుల పల్లి, హుస్నాబాద్, అక్కన్నపేట్ మండలా ల్లోని అన్ని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పార్టీ నుంచి అభ్యర్థులను నిలబెట్టే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గ కో కన్వీనర్ అందె స్వామి, ఆదరి శ్రీనివాస్, కోఆర్డినేటర్ కనకుట్ల శంకర్, సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అవసరాలను ప్రభుత్వమే కాదు, ప్రజలు గుర్తించాలి

**- జిరాక్స్ మిషన్ అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుడ్ల బాబు**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 27:** ప్రభుత్వ పాఠశాల చిన్న చిన్న అవసరాలను ప్రభుత్వమే గుర్తించి నిధులు సమకూర్చాలని ఎదురుచూసే బదులు పరిసరాల ప్రజలే తలో చేయి వేసి అవసరాలను తీర్చాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుడ్ల బాబు తెలిపారు. చేర్యాల పెద్దమ్మ గడ్డలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిరాక్స్ మిషన్ లేని లోటును తెలుసుకొని ఇంతకుముందు ఇదే పాఠశాలలో పనిచేసిన గుడ్ల బాబు ఉపాధ్యాయులు జిరాక్స్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా గుడ్ల బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని విధాలుగా పాఠశాలలకు సహాయం చేస్తున్నా చిన్న చిన్న అవసరాలకు స్థానికులు తలో చేయి వేసి అవసరాలను తీర్చాలని తెలుపు తూ నిరుపేద కుటుంబంలో పుట్టిన తాను కష్టపడి చదువుకొని ఉపాధ్యాయుడు అయ్యానని గుర్తు చేసుకుంటూ విద్యార్థులను కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు రాధాబాయి, మహేందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- కమిషనర్ జ్యోతి రెడ్డి**

**అమీన్పూర్ నవంబర్ 27 (జనం సాక్షి)**

అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే స్థానికులు నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఆమెతోపాటు డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్ ఉన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 27 (జనం సాక్షి)**



గ్రామపంచాయతీ ఎన్నికలకు సంగారెడ్డి మండలంలోని 11 గ్రామాలకు , 11 సర్పంచ్ అభ్యర్థులు 18 వార్డు నెంబర్ అభ్యర్థులు ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను గురువారం సమర్పించారు కంది మండలం లోని 22 గ్రామపంచాయతీలకు 17, సర్పంచ్ నామినేషన్లను 37 వార్డ్ మెంబర్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కంది గ్రామపంచాయతీ నుండి శ్రీరామ్ సాయి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మీ బుచ్చి రాములు, నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు, తాళ్లపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అంకేని యశోదమ్మ, ఇస్మాల్ ఖాన్ పెట్ లో బలరాం, హనుమాన్ నగర్, మోహన్ సింగ్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.



## హుస్నాబాద్‌లో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**హుస్నాబాద్ నవంబర్ 27 జనం సాక్షి :** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని హుస్నాబాద్ మండల స్తూపం ప్రాంతంలో డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్శనలో హెలీప్యాడ్ ల్యాండింగ్‌కు సంబంధించిన సదుపాయాలు, గ్రౌండ్ ఏర్పాట్లను సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి గారు స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు వల్లపు రాజు, గంపల శ్రీనివాస్, లావుడియా బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట తిరుమల రైస్ మిల్‌లో చోరి

### నాలుగు నెలల్లో రెండో సారి చోరి

**మెదక్, నవంబర్ 27 (జనం సాక్షి):**



జిల్లాలోని కొల్చారం మండలం వ్యాపార కేంద్రమైన రంగంపేటలో తిరుమల రైస్ మిల్లు గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి కార్యాలయ గది తాళాలు పగలగొట్టి అల్మారా ను వంచి చోరీకి పాల్పడ్డారు. మూడు నెలల్లో ఇదే రైస్ మిల్లు లో రెండుసార్లు చోరి జరగడం గమనార్హం. తిరుమల రైస్ మిల్లు మూడు నెలల క్రితం చోరీ జరిగింది అప్పుడు సుమారు మూడున్నర లక్షల రూపాయల నగదు గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీ చేశారు. గతంలో జరిగినట్లే బుధవారం రాత్రి కుడా కార్యాలయ గది తాళాలు పగలగొట్టి అల్మర డోర్లు వంచి చోరి కి పాల్పడ్డారు. ఈ సంఘటనలో సుమారు రూ 11 వేల రూపాయల కాయిన్స్, 20000 రూపాయల నగదు దోపిడీ జరిగినట్లు యజమాని కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిల్లు యజమాని ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ కేసు నమోదు చేసుకొని మెదక్ నుండి ప్రత్యేక క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఒకే మిల్లులో మూడు నెలలు రెండు సార్లు చోరీ జరగడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా పోలీసులు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ ను పెంచి వరుస చోరీలను అరికట్టాలని రంగంపేట పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పోటీ చేసే అభ్యర్థులకు కొత్త బ్యాంక్ అకౌంట్ కంపల్సరీ : ఆర్డీఓ

**తూప్రాన్ నవంబర్ 27( జనం సాక్షి)::**

సర్పంచ్ వార్డు లకు పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ నువ్వు నామినేషన్ పత్రంతో సమర్పించాలని సుఖం ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ ఆదివారం నుంచే 4 మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నందున సర్పంచు, వార్డు స్థానాలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో కొత్త బ్యాంక్ అకౌంట్‌ను లేదా కొత్త పోస్ట్ ఆఫీస్ అకౌంట్‌ను అభ్యర్థులు తమ నామినేషన్ పత్రంతో పాటు సమర్పించాలని తూప్రాన్ ఆర్డీవో సూచించారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, నార్సింగి మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలకు వార్డు స్థానాలకు ఈ ఆదివారం నుంచే నామినేషన్లను ఆయా ఎంపిడిఓ ఆఫీసుల పరిధిలో స్వీకరిస్తారని ఆర్డీవో తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు పై విషయా లను గమనించి, నామినేషన్ వేయడానికి ఆదివారం, సోమవారం మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుంది కాబట్టి, నామినేషన్ కు కావలసిన పత్రాలను ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

